జనవాహిని

ప్రచురణ :తెలంగాణ, | సంపుటి-08 సంచిక :87 | మంగళవారం 23 , జనవరి, 2024 | పేజీలు : 8 | వెల : 2/-

'రియల్'కుఅండగా నిలవండి

రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించండి.. 10 శాతం మార్టిగేజ్‌ను ఎత్తేయండి.. భట్టిని కోరిన రియల్టర్లు

రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యం

ఎల్ఆర్ఎస్ అర్జీలను పరిష్కరిస్తాం: భట్టి

హైదరాబాద్, జనవరి 22): రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి అండగా నిలవాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరారు. ఈ మేరకు నేషనల్ రియల్ ఎస్టేట్ డెవల్‌పమెంట్ కౌన్సిల్(నరెడ్కో) ప్రతినిధులు సోమవారం డిప్యూటీ సీఎంను సచివాలయంలో కలిసి తమ సమస్యలను వివరించారు. భవన నిర్మాణాల సమయంలో తాత్కాలికంగా తీసుకుంటున్న విద్యుత్తు కనెక్షన్లకు యూనిట్‌కు రూ.9 నుంచి రూ.14కు చార్జీలు పెంచారని, వీటిని తగ్గించాలని కోరారు. భవన నిర్మా ణ అనుమతులు తీసుకునే సమయంలో 10శాతం ఆస్తిని మార్టిగేజ్ చేసుకునే విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఏర్పాటై కొనుగోలుదారుల

వివరాలు 2లో..

రేవంత్ భుజంపై బీజేపీ తుపాకీ

మోదీ దానితో బీఆర్ఎస్‌ని కాలుస్తారట.. బీజేపీ, కాంగ్రెస్ అక్రమ బంధాన్ని మైనార్టీలకు చెప్పండి

పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకనే ఓటమి: కేటీఆర్

ప్రచారంలో అబద్ధం, పాలనలో అసహనం.. ఇదే కాంగ్రెస్: హరీశ్

హైదరాబాద్, జనవరి 22 : 'ప్రధాని మోదీ సీఎం రేవంత్‌రెడ్డి భుజం మీద తుపాకీ పెట్టి బీఆర్ఎసను కాలుస్తారట. అదానీని ఒకవైపు రాహుల్‌గాంధీ దొంగ అంటుంటే.. రేవంత్ మాత్రం దొర అంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసంలో బయటపడింది. వారి గురించి మైనార్టీ సోదరులకు చెప్పండి" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

వివరాలు 2లో..

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీ!

మాజీ ఐపీఎస్ పేరును గవర్నర్ ఆమోదం కోసం పంపిన ప్రభుత్వం

విదేశీ పర్యటన నుంచి రాగానే టీఎస్‌పీఎస్సీపై దృష్టి పెట్టిన సీఎం

చైర్మన్ పదవికి 50కి పైగా దరఖాస్తులు.. సభ్యుల పదవులకు 320 దరఖాస్తులను పరిశీలించిన సెర్చ్ కమిటీ

హైదరాబాద్, జనవరి 22 తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎసపీఎస్సీ) చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు

2లో..

100 రోజులోపే ఉచిత విద్యుత్ అమలు

మేనేజ్‌మెంట్ కోటా ఎమ్మెల్యే మాటలు నమ్మొద్దు

కేసీఆర్ కుటుంబం తర్వాత జైలుకెళ్లేది జగదీశ్‌రెడ్డే: మంత్రి కోమటిరెడ్డి

వివరాలు 2లో..

మళ్లీ టీఆర్ఎస్?



నెలాఖరులోపు గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం

లోక్‌సభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థులు ఎవరన్నదానిపై కూడా

బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చడంపై తీవ్రంగా సమాలోచన

లోక్‌సభ సన్నాహక సమావేశాల్లో కార్యకర్తల డిమాండ్ ఇదే

కేడర్ లేవనెత్తిన విషయాలు ఎప్పటికప్పుడు కేసీఆర్ దృష్టికి

వివరాలు 2లో..

రామయ్యా.. వచ్చాడయ్యా!



అయోధ్యలో ఆవిష్కృతమైన ఆధ్యాత్మిక అద్భుతం

సాకేతపురిలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ

కళ్లకు కట్టిన వస్త్రం తీసి.. కాటుక దిద్ది.. అద్దం చూపి నరేంద్ర మోదీ చేతుల మీదుగా

చారిత్రక మహోత్సవం

తొలి హారతి ఇచ్చి దర్శనం చేసుకున్న ప్రధాని మోదీ

అభిజిత్ లగ్నంలో 84 సెకన్లపాటు కొనసాగిన క్రతువు

గర్భగుడిలో యోగి, ఆనందీ , మోహన్ భాగవత్ కూడా

తర్వాత శివుడికి అభిషేకం, జటాయు విగ్రహావిష్కరణ

రామ మందిర నిర్మాణ కార్మికులకు మోదీ సత్కారం

8000 మందికిపైగా అతిథులు

కార్యక్రమానికి హాజరు

అయోధ్య, జనవరి 22: మనం జీవించి ఉండగా ఈ జన్మలో కళ్లజూస్తామా!? అని ఎంతోమంది భారతీయులు ఆకాంక్షించిన అద్భుతం అయోధ్యలో ఆవిష్కృతమైంది! అక్కడ రామ మందిరం నిర్మించాలన్న హిందువుల కల సాకారమైంది! టెంట్‌లో ఉన్న రాముడు మందిరంలోకి రావాలన్న రామ భక్తుల ఆకాంక్ష ఫలించింది! భారత రాజకీయ, ఆధ్యాత్మిక చరిత్రలోనే మహోన్నత ఘట్టానికి శ్రీకారం చుట్టుకుంది! అయోధ్యలో దాదాపు 8000 మంది అతిథులుబీ ప్రపంచవ్యాప్తంగా టీవీ తెరలపై కోట్లాదిమంది భారతీయులు భక్తి తన్మయత్వంతో చూస్తుండగా సాకేతపురిలో కొత్తగా నిర్మించిన ఆలయంలో 51 అంగుళాల(4.25 అడుగుల) బాల రాముడు కొలువుదీరాడు! ప్రధాని మోదీ చేతుల మీదుగా

వివరాలు 2లో..

మెట్రో రెండోదశకు ఓకే

విస్తరణకు రూట్‌మ్యాప్ ఖరారు చేసిన ప్రభుత్వం

70 కిలోమీటర్ల మార్గం నిర్మించేలా ప్రణాళికలు

29 కిలోమీటర్లతో నాగోలు-ఎయిర్‌పోర్టు కారిడార్

మైలార్‌దేవ్‌పల్లి నుంచి ప్రతిపాదిత హైకోర్టు వరకు

2లో..

'రియల్'కు అండగా నిలవండి

హైదరాబాద్, జనవరి 22 (: రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి అండగా నిలవాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరారు. ఈ మేరకు నేషనల్ రియల్ ఎస్టేట్ డెవల్‌పమెంట్ కౌన్సిల్(నరెడ్కో) ప్రతినిధులు సోమవారం డిప్యూటీ సీఎంను సచివాలయంలో కలిసి తమ సమస్యలను వివరించారు. భవన నిర్మాణాల సమయంలో తాత్కాలికంగా తీసుకుంటున్న విద్యుత్తు కనెక్షన్లకు యూనిట్‌కు రూ.9 నుంచి రూ.14కు చార్జీలు పెంచారని, వీటిని తగ్గించాలని కోరారు. భవన నిర్మా ణ అనుమతులు తీసుకునే సమయంలో 10శాతం ఆస్తిని మార్టిగేజ్ చేసుకునే విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఏర్పాటై కొనుగోలుదారుల హక్కులను రక్షిస్తోందని, అప్పుడు 10శాతం తనఖా విధానాన్ని అమ లుచేయడం సమంజసంకాదన్నారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీలు చాలా ఎక్కువగా ఉన్నాయని, వీటిని కూడా సాధ్యమైనంత మేర తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీం కింద లక్షలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని క్లియర్ చేయాలని కోరారు. తద్వారా నిర్మాణాలు పుంజుకుని ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. 'టీఎసబీ-పాస్' కింద రంగారెడ్డి జిల్లాలోని వివిధ నిర్మాణ ప్రాజెక్టుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, రెండేళ్లుగా ఇవి క్లియర్ కాకపోవడంతో నిర్మాణ రంగంలో వేగం తగ్గిందని తెలిపారు. రాష్ట్రంలో ఆరు నెలలుగా 'ఎన్విరాన్మెంటల్ కమిటీ' లేదని, వెంటనే కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

వెల్త్ క్రియేటర్లను ఇబ్బంది పెట్టబోం

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌రంగ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న రియల్టీ రంగం వంటి వెల్త్ క్రియేటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టబోమన్నారు. థేమ్స్ నది మాదిరిగా మూసీనదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించామని, రీజినల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రెండు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో నరెడ్కో ప్రతినిధులు మేకా విజయసాయి, కె.శ్రీధర్‌రెడ్డి, కాళీప్రసాద్, దశరథ్‌రెడ్డి,చలపతిరావు, భూపాల్‌రెడ్డి, మారోజు శ్రీధర్‌రావు, అశోక్, రామిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఆదాయ మార్గాలను అన్వేషించండి

మద్యం ధరలను పెంచకుండా ఎక్సైజ్ రాబడిని పెంచడానికి మార్గాలను అన్వేషించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎక్సైజ్‌శాఖ అధికారులకు సూచించారు. ఎక్సైజ్, పర్యాటకం, సాంస్కృతిక శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై ఆ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులతో సచివాలయంలో భట్టి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలైట్ బార్లు, ఎలైట్ వైన్ షాపులను ఏర్పాటు చేయడానికి నిర్దిష్ట విధానం, మార్గదర్శకాలను రూపొందించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఎక్సైజ్, పోలీ సు, సమాచార పౌర సంబంధాల శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేయాలని, ఓ ప్రణాళికను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో టెంపుల్, ఎకో టూరిజాన్ని పెంచడానికి దేవాదాయ, పర్యాటక శాఖలు, ఆర్టీసీ సమన్వయంతో పని చేయాలని సూచించారు. టూరిజం పాలసీని రూపొందించాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీ!

హైదరాబాద్, జనవరి 22 తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎసపీఎస్సీ) చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. ఐపీఎస్ అధికారిగా పనిచేసిన ఆయన ఎంపిక ద్వారా నిరుద్యోగుల్లో నమ్మకాన్ని ఏర్పరచడంతో పాటు నియామక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. చైర్మన్‌గా ఆయన పేరును ప్రతిపాదిస్తూ ఆమోదం కోసం గవర్నర్‌కు పంపించినట్టు సమాచారం. గవర్నర్ ఆమోదించిన వెంటనే ఆయన చైర్మన్‌గా నియమితులు కానున్నారు. డీజీపీగా పనిచేసి రిటైరైన వారిలో 62 ఏళ్లలోపు ఉన్న మాజీ అధికారి మహేందర్ రెడ్డి మాత్రమే ఉన్నారు. చైర్మన్ పోస్టుకు ఆయన పేరునే ప్రభుత్వం ఎంపిక చేసినట్టుగా తెలుస్తోంది. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎసపీఎస్సీ చైర్మన్ పదవి భర్తీపై దృష్టి పెట్టారు. చైర్మన్‌తో పాటు సభ్యుల పోస్టుల కోసం ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. వాటిని సోమవారం సెర్చ్ కమిటీ పరిశీలించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆధ్వర్యంలోని ఈ కమిటీ సమావేశంలో లా సెక్రటరీ తిరుపతి, జీఏడీ అధికారిణి నిర్మల పాల్గొన్నారు. ఈ పోస్టుల కోసం వివిధ రంగాలకు చెందిన వారి నుంచి సుమారు 371 దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. ఇందులో 50కి పైగా చైర్మన్ పోస్టు కోసం వచ్చినట్టు సమాచారం. టీఎసపీఎస్సీలో చైర్మ న్ పోస్టుతోపాటు 11 సభ్యుల పోస్టులున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు కొనసాగుతున్నారు. ఇం దులో ఒక సభ్యురాలు రాజీనామా చేసినా ఇంకా గవర్నర్ ఆమోదించలేదు. మరో సభ్యురాలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉంది. దాంతో మొత్తం 11 పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. సాంకేతికంగా ప్రస్తుతం 9 సభ్యుల పోస్టు లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం చైర్మన్ పోస్టుకు సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వం గవర్నర్‌కు పం పించినట్టు తెలిసింది. టీఎసపీఎస్సీని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాదిరిగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. సాధారణంగా టీఎసపీఎస్సీలో 50శాతం పోస్టులకు సివిల్ సర్వీసెసలో పనిచేసిన వారిని, మిగిలిన సగానికి సైన్స్, టెక్నాలజీ, అకడమిక్ తదితర రంగాల్లోని నిపుణులను పరిగణనలోకి తీసుకోనున్నారు. గత ప్రభుత్వం టీఎసపీఎస్సీ ఆధ్వర్యంలో చేపట్టిన నియామకాలపై తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడిన విషయం తెలిసిందే. పలు పోస్టుల పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం, పరీక్షలు రద్దు చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. అనేక పోస్టుల పరీక్షలు వాయిదా పడ్డాయి. దీంతో నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో టీఎసపీఎస్సీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి యూపీఎస్సీ చైర్మన్‌ను కలిసి చర్చించారు. అధికారులు కేరళవంటి రాష్ట్రాలకు వెళ్లి అక్కడి వ్యవస్థను పరిశీలించారు.

గ్రూపు-4 పోస్టుల భవిష్యత్తు ఏమిటి?

గ్రూపు-4పోస్టుల విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కీలకంకానుంది. సుమారు 8,039 గ్రూపు-4 పోస్టు ల భర్తీకి ఇప్పటికే పరీక్షలు జరిగాయి. జూలై 1న నిర్వహించిన ఈ పరీక్షకు అక్టోబరులో తుది కీని విడుదల చేశారు. ఇప్పటి వరకు ఫలితాలు ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోయింది. దాంతో ఈ పోస్టుల భర్తీ విషయంలో కొత్త ప్రభుత్వ నిర్ణయం కోసం అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. మిగిలిన గ్రూపుల పోస్టులతో పోలిస్తే గ్రూపు-4 పోస్టుల భర్తీ కొంత ప్రత్యేకంగా ఉంది. గతంలో ఒకసారి రద్దు అయిన గ్రూపు-1 పోస్టుల కోసం రెండోసారి పరీక్ష నిర్వహించారు. అయితే ఈ పరీక్షను కూడా రద్దు చేయాలని హైకోర్టు ఆదేశించింది. దాంతో ఈ తీర్పుపై కమిషన్ సుప్రీం కోర్టుకు వెళ్లింది. సుప్రీం తీర్పు బట్టి గ్రూపు-1 పోస్టుల భవిష్యత్తు ఆధారపడి ఉంది. గ్రూపు-2, 3 పోస్టులకు ఇంకా పరీక్షలు నిర్వహించలేదు. గ్రూపు-2 పోస్టులకు గతంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ ఎన్నికల వల్ల వాయిదా వేశారు. మళ్లీ నిర్వహించే తేదీలను ప్రకటించలేదు. గ్రూపు-3 పోస్టుల పరీక్షలకు ఇప్పటి వరకు తేదీలు ప్రకటించలేదు. దాంతో వీటికి కొత్త తేదీలు ప్రకటిస్తే సరిపోతుంది. గ్రూపు-2 పోస్టుల విషయంలో మాత్రం ఇప్పటికే పరీక్షలు నిర్వహించినందున వాటి ఫలితాలు వెల్లడించాల్సి ఉంది. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

100 రోజుల్లోపే ఉచిత విద్యుత్ అమలు

నల్లగొండటౌన్/తిప్పర్తి, జనవరి 22:

'గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలుపై మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చిన ఎమ్మెల్యే అవాకులు చవాకులు పేలుతున్నారు. బిల్లులు కట్టవద్దంటున్నారు. వంద రోజుల్లోపు ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తాం. హామీల విషయంలో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు' అని ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజలకు సూచించారు. సోమవారం నల్లగొండ కలెక్టరేట్‌లో 'ప్రజావాణి'లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కమీషన్ల కారణంగా యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో అవినీతి జరిగిందన్నా రు. త్వరలోనే ఈ బండారం బయటపడుతుందని వ్యాఖ్యానించారు. రూ.85 వేల కోట్ల నష్టాల్లో ఉన్న విద్యుత్ సంస్థను గాడినపెట్టేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ తెలంగాణకు అన్యాయం చేశాడని, రాష్ట్రానికి వచ్చే నీటిని ఏపీ సీఎం జగన్ తీసుకెళ్లాడని ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను సాధిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తర్వాత జైలుకు వెళ్లే రెండో వ్యక్తి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డేనని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. 'తెలంగాణ కోసం మంత్రి పదవిని విసిరికొట్టిన నాపై అక్రమ మద్యం కేసులో అరెస్టయిన వ్యక్తి ఆరోపణలు చేయడం విడ్డూరం.

రామయ్యా.. వచ్చాడయ్యా!

ండగా.. తొలుత, విగ్రహం కళ్లకు అచ్చాదనగా కట్టిన వస్త్రాన్ని మోదీ తొలగించారు. అనంతరం, బంగారంతో చేసిన చిన్న కడ్డీతో బాల రాముడి కళ్లకు కాటుక దిద్దారు. తర్వాత ఆయనకు అద్దాన్ని చూపించారు. చివరిగా, తొలి మహా హారతిని మోదీ ఇచ్చారు. తామర పువ్వును రాముడి పాదాల వద్ద ఉంచి, సాష్టాంగ నమస్కారం చేశారు. దీనితో ప్రాణ ప్రతిష్ఠ క్రతువు పూర్తయింది. ఆ వెంటనే, ఎడమ చేతిలో విల్లు, కుడి చేతిలో బాణం ధరించిన ఐదు సంవత్సరాల అయోధ్య రాముడు చిరు మందహాసం, ప్రసన్న వదనంతో భక్తులకు దర్శనమిచ్చాడు. పసుపు రంగు పంచె, రాళ్లు పొదిగిన స్వర్ణాభరణాలు, ఎరుపు, పసుపు, వంకాయ రంగు పువ్వులతో కూడిన దండలు ధరించిన రామయ్య నయనానందకరంగా కనిపించాడు. దాంతో, జైశ్రీరాం నినాదాలు అయోధ్యలో మార్మోగాయి. కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీతోపాటు ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎసఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ మాత్రమే గర్భ గుడిలో ఆశీనులయ్యారు. తొలుత వారు రాముడిని దర్శించుకున్న తర్వాత అతిథులనూ అనుమతించారు. మంగళవారం నుంచి భక్తులు రాముడిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. దాదాపు ఐదారు అంగుళాల ఎత్తు మాత్రమే ఉన్న రామ్‌లల్లా విగ్రహాలనూ అక్కడే ఉంచారు. కార్యక్రమానికి 11 వేల మందికిపైగా అతిథులకు ఆహ్వానాలు పంపగా.. ఎనిమిది వేల మందికిపైగా ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, సినీ నటులు, క్రీడాకారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. అయోధ్య మహోత్సవాన్ని బీజేపీ రాజకీయం చేసిందని ఆరోపిస్తూ ప్రతిపక్షంతోపాటు వివిధ పార్టీల నేతలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అనంతరం, అక్కడికి కొద్ది దూరంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు మోదీ సహా ఇతర నేతలు చేరుకున్నారు. అక్కడ అతిథులను ఉద్దేశించి ప్రసంగించారు. 'మన రాముడు తిరిగొచ్చాడు' అని మోదీ అనడంతోనే జైశ్రీరాం నినాదాలు మార్మోగాయి.

రేవంత్ భుజంపై బీజేపీ తుపాకీ

హైదరాబాద్, జనవరి 22 : 'ప్రధాని మోదీ సీఎం రేవంత్‌రెడ్డి భుజం మీద తుపాకీ పెట్టి బీఆర్ఎసను కాలుస్తారట. అదానీని ఒకవైపు రాహుల్‌గాంధీ దొంగ అంటుంటే.. రేవంత్ మాత్రం దొర అంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసంలో బయటపడింది. వారి గురించి మైనార్టీ సోదరులకు చెప్పండి" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఉదాసీనత, మీమాంస వీడి ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు? ఇపుడేం చేస్తున్నారో ప్రజలకు వివరించాలన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో నాగార్జున సాగర్ ఆయకట్టుకు క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి వచ్చిందన్నారు. ఇలాంటి పరిస్థితి మొదటిసారి అని పేర్కొన్నారు. శ్రీరాంసాగర్ చివరి ఆయకట్టును ఎండగడుతున్నారని.. కరెంటు కోతలు మొదలయ్యాయని, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కేంద్రం చేతిలో పెడుతున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లు ఊహించలేదని, ఇష్టమొచ్చినట్లు హామీలిచ్చి.. తప్పించుకోజూస్తున్నారని, హామీలు అమలు చేసేవరకు వదిలిపెట్టే పరిస్థితే లేదన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కరెంటు బిల్లులు కట్టొద్దని నవంబరులోనే కోరారని, నల్లగొండ ప్రజలు బిల్లులను ఆయనకు పంపాలని సూచించారు. కాంగ్రెసకు ఇప్పటికే పలు వర్గాలు దూరమయ్యాయని, కేసీఆర్‌పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉందని, లోక్‌సభ ఎన్నికల్లో దీనిని అనుకూలంగా మలచుకోవాలన్నారు.

మళ్లీ టీఆర్ఎస్?

హైదరాబాద్, జనవరి 22 పార్టీ పేరును టీఆర్ఎసగా మార్చడం సహా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు లోపు ముఖ్య నేతలతో సమావేశమై.. లోక్‌సభ నియోజకవర్గాల సమీక్ష సందర్భంగా కార్యకర్తలు చేసిన సూచనలు, వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారం, పార్టీ కమిటీల ఏర్పాటు, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ స్పందిస్తారని సమాచారం. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థులు ఎవరన్నది కూడా తేల్చనున్నారని బీఆర్ఎస్ ముఖ్యులు పేర్కొంటున్నారు. ఈ నెల 3న మొదలై సోమవారం వరకు జరిగిన లోక్‌సభ నియోజకవర్గాల సమీక్షలో కార్యకర్తల సూచనలను ముఖ్య నాయకులు ఏ రోజుకా రోజు కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. వీటిలో.. అధికారంలో ఉండగా కార్యకర్తలకు ఎమ్మెల్యేల వేధింపులు, విస్మరించడం వంటివాటిని గులాబీ బాస్ సీరియ్‌సగా తీసుకున్నట్లు సమాచారం. అభ్యర్థులను ఓడించిన నాయకులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డవారిపై వేటు వేయాలని కార్యకర్తలు చేసిన డిమాండ్లపై కేసీఆర్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీల ఏర్పాటు పైనా కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. కాగా, ఉద్యమ పార్టీగా ప్రారంభమైన టీఆర్ఎసను.. బీఆర్ఎసగా ఎందుకు మార్చారని దాదాపు అన్ని లోక్ సభ నియోజకవర్గాల కార్యకర్తలు సమీక్షల సందర్భంగా ప్రశ్నించారు. ప్రజలకు దూరం కావడానికి ఇది కూడా ఓ కారణమని కొందరు అభిప్రాయపడ్డారు. మళ్లీ టీఆర్ఎసగా మారిస్తేనే బతికి బట్టకడతామని స్పష్టం చేశారు. దీనిని కేసీఆర్ దృష్టికి తీసుకువెళతామని కేటీఆర్, హరీష్ సహా ముఖ్య నేతలు పేర్కొన్నారు. కాగా, పార్లమెంటు ఎన్నికల్లో ఆశించినట్లు ఫలితాలు దక్కితే బీఆర్ఎసగానే కొనసాగించాలని లేదంటే టీఆర్ఎసగా మార్చాలని పేరు మార్పుపై మరో వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు చేవెళ్ల, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించారు. మిగిలిన స్థానాలపై త్వరలో స్పష్టత రానుంది.

మెట్రో రెండోదశకు ఓకే

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, జనవరి 22 హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు రూట్ మ్యాప్ ఖరారైంది. సుమారు 70 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన పాత ప్రణాళికలను రద్దు చేసి.. నూతన ప్రణాళికలకు ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఫేజ్-2 విస్తరణకు రూట్ మ్యాప్‌ను అధికారులు రూపొందించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టును, నూతనంగా హైకోర్టు భవనం నిర్మించే రాజేంద్రనగర్‌ను కూడా కలుపుతూ నగరం నలుమూలలను అనుసంధానం చేసేలా ఈ రూట్ మ్యాప్‌ను తయారు చేశారు. దీని ప్రకారం.. మెట్రో రెండో దశలో కారిడార్-2 కింద పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్లు, ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్డు వరకు 1.5 కిలోమీటర్ల మేర నూతన మార్గాన్ని ప్రతిపాదించారు. ఇక కారిడార్-4 సూపర్‌లైన్‌లో. మైలార్‌దేవపల్లి- ఆరాంగఢ్, రాజేంద్రనగర్ వద్ద ప్రతిపాదించిన నూతన హైకోర్టు స్థలం వరకు మెట్రో సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇదే కారిడార్ కింద.. నాగోలు నుంచి ఎల్‌బీనగర్‌కు, అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్డు, మైలార్‌దేవ్‌పల్లి, పీ7 రోడ్డు మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 29 కిలోమీటర్ల మేర నూతన మార్గాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇక కారిడార్-5లో రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ వరకు సుమారు 8 కిలోమీటర్ల మేర నూతన మార్గాన్ని ప్రతిపాదించారు. కారిడార్-6లో మియాపూర్ నుంచి బీహెచ్ఈఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు 14 కిలోమీటర్ల మేర నూతన మార్గాన్ని ఏర్పాటు చేయనున్నారు.

రాముడు నిజమైన సామ్యవాది

- ఉమాశేషారావు వైద్య లెక్చరర్

కామారెడ్డి జనవరి 22 జనవాహిణి ఎందుకు పూజిస్తున్నాం ఆయనను?మనలాగే మానవ జన్మెత్తాడుకదా! ఏమిటి ప్రత్యే కత?ఈ రామాయణాన్ని వ్రాసి న మహర్షివాల్మీకినేటిలెక్కలలో ఒక గిరిజను డు.రాముడికిసహ యం చేసిన వారు గిరిజనులు వానరులు.రాముడు ఎంగిలి తిన్నది ఒక గిరిజన స్త్రీశబరిరాముడికి అన్యాయం చేసినది వేదవేదాంగవేత్త అయిఉండి కూడా రాక్షసప్రవృత్తికలిగిన వాడురావణుడుపదిహేను సంవత్సరాల ప్రాయంలోనే ఘోరరాక్షసి తాటక ప్రాణాలను వైతరిణిదాటించాడుశివధనుస్సును అవలీలగా ఎక్కుబెట్టి అతివసీతనుగెలుచుకున్నాడు! భార్యాభర్తల అనురాగానికి ఈ రోజుకు కూడా వారే నిర్వచనం, ఎప్పటికీ వారే!అర్ధరూపాయి ఆస్థికోసం కన్నతండ్రిని అడ్డంగా నరికేఅన్నములున్నఈసృష్టిలో.ఇంకాసేపట్లో పట్టాభిషేకము, చక్రవర్తి కాబోతున్నాడుఅంత లోనేతండ్రిఆదేశముఅడవులకు పొమ్మనమనిఏ మాత్రం తొణకలేదు! బెణకలేదు!తం డ్రి పట్ల రవ్వంతధిక్కారమూలేదు! అడవికిప్రియ సతితో,అనుంగుసోదరుడితో పయనమయ్యాడుతనప్రియమిత్రుడు ,ఆత్మసమోసఖా! ఆత్మసఖుడయిన గుహుడిని ఆప్యాయంగా కౌగ లించుకొనిఆదరంగాపలకరించి మౌనంగా గంగ దాటాడు!..ఈ గుహుడు ఒక నిషాదుడు .. రాముడి ఆత్మ!అన్నా! నీకన్నా రాజ్యం నాకు ఏపాటిది! నేను నీకు సేవకుడిని అని తమ్ముడు భరతుడు కన్నీటితో పాదాలు కడిగి ప్రార్ధించినా, పూవుల లో పెట్టిరాజ్యాన్నితిరిగిఅప్పగించినా, తండ్రికి అనృతదోషము అంటకూడదని భరతుడి ప్రార్ద నతిరస్కరించాడుఅన్నదమ్ముల అనురాగానికి ఈ నాటికీ ఎవ్వరూ చేరుకోలేని శిఖరాలు ఆ నలుగురు అన్నదమ్ములు!భార్య అపహరింపబడ్డ తరు వాత అంత దుఃఖాన్ని దిగ మింగి జటాయువుకు దహన సంస్కారాలు చేసి పశు పక్ష్యా దులు కూడ మనలాంటి ప్రాణు లే అని లోకానికి సందే శమి చ్చాడుపోతే పోయిందిలే ఆడ వాళ్ళు బోలెడంత మంది దొరు కుతారు,నాకేంటి మహారాజునుఅని అనుకున్నాడా.లేదు ఆవి డ దొరికేంత వరకు ప్రాణంలేని కట్టెలాగ బ్రతికాడు తప్ప అన్య స్త్రీలను కన్నెత్తి చూసికూడా ఎరుగడుమనుషులను క్రమ పద్ధతిలో నడిపి విజయాలు చాలామంది యోధులు సాధిం చారుకానీచంచల స్వభావు లయిన కోతులనుఒక్కతాటిమీ దకుతెచ్చివిజయంసాధించాడుబలమయిన శత్రువును జయించడానికి ఎంతనైపుణ్యం కావాలిఎంత ఓపికఉండాలిఎంత స్పష్టదృష్టి ఉండాలి!రావణలంక స్వర్ణలంకఅది వశమయిన తరువాత కూడా అయోధ్యకు తిరిగి వెళ్ళాడు తప్ప, లంకానగర వైభవం ఆ యన ను ఏమాత్రం మోహంలో పడేయలేదుబలము,వీర్యము,తేజస్సు,పితృవాక్పాలనఏ పత్నీవ్రతము,సో దరప్రేమ,ధర్మవర్తనంగొప్పనాయకత్వం,స్నేహధర్మం ఇంతేనా,ఆయన సర్వ భూతమనోహరుడుఏదిలేదు ఆయనదగ్గరఒక్కొక్కలక్షణము ఒక్కొక్కఎవరె స్టుశిఖరమేఆయన తరువాతనే ఎవరయినాఏ కాలంలో అయినా అత్యు త్తమ మానవుడు ఆయనేఅత్యుత్త మమైనవన్నీ నేనే!' అని కదా కృష్ణపరమా త్మచెప్పినదిరుద్రులలో..శంకరుడువేదాలలో ..సామవేదముపక్షులలో .గరుత్మంత ుడుచెట్లలో రావిచెట్టుమృగా లలోసింహముశస్త్రధారులలో .శ్రీ రాముడువిధంగా అంతేనవంచకులలో.. జూదముకూడా యనవిభూతి యుక్తము, ఐశ్వర్యయుక్తము,కాంతియుక్తము,శక్తియ ుక్తము,అయినవి ఏద యినా ఆయనే! ఆయన అంశే!యద్యద్విభూతిమత్ సత్త్వం శ్రీ మదూర్జితమేవ వాతత్త దేవావగచ్ఛ త్వం మమతేజోంశ సంభవమ్మరి శ్రీ రాముడు ఈ నిర్వచనం ప్రకారం రామ"బ్రహ్మ మే"కదాశ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

నిరుపేదలకు పథకాలు అందాలన్నదే మోదీ లక్ష్యం

కామారెడ్డి జనవరి 22 జనవాహిణి నిరుపేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో సోమవారం వికసిత భారత్ ఎల్ఈడీ స్క్రీన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో వీధి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తూ పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. రుణాలు సక్రమంగా చెల్లించిన వీధి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా రెట్టింపు రుణాలు ఇస్తున్నాయని చెప్పారు.వీధి వ్యాపారులు లబ్ధి పొందిన తీరును ఈ సందర్భంగా లబ్ధిదారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాలెండర్లను, వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాటల రూపంలో పాడి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ భార్గవ్, డీఎన్ఓ, ఎస్బీఐ మేనేజర్ వినయ్ చంద్ర, పీఆర్?పీ సునీత, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వీధి వ్యాపారులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

అయోధ్యకు మద్దతుగా... శ్రీరామ కళ్యాణం

పెద్దపల్లి:రామగిరి:((జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ఘనంగా శ్రీ సీతారామచం %ఎదీ%ద్ర కళ్యాణ మహోత్సవం జరిగింది. అయోధ్యలో బాల రాముడి అభిజిత్ లగ్నంలో ప్రాణప్రతిష్ట జరిగిన విషయం విధితమే.ఈ క్రమంలో 34 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం జరిగింది. జై శ్రీరామ్...జై జై శ్రీరామ్... అనే భక్తుల నినాదాలతో దేవాలయం మార్మోగింది. కళ్యాణ మహోత్సవంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీపాదరావు ట్రస్ట్ చైర్మన్ ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తమ్ముడు దుద్దిల్ల శీను బాబు దేవాలయంలో పూజలు నిర్వహించారు. భక్తులకు అయోధ్యా కార్డ్ ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, ఎంపీటీసీ ధర్ముల రాజసంపాత్, వార్డ్ సభ్యులు కెక్కేర్ల ఉష,కొడారి సది, ఆలయ కమిటీ సభ్యులు, భారీగా భక్తులు పాల్గొన్నారు.

రైలులో నుంచి జారిపడి ఒకరికి తీవ్ర గాయాలు

కామారెడ్డి జనవరి 22 జనవాహిణి కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ శివారులో సోమవారం నడుస్తున్న రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఒకరికి తీవ్ర గాయాలైనట్లు రైల్వే ఎస్సై తావు నాయక్ తెలిపారు. కాగా క్షతగాత్రుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, ఇతన్ని కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి ఆచూకీ కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. సంబంధికులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని కోరారు.

షబ్బీర్ అలీ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి జనవరి 22 జనవాహిణి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖల ప్రభుత్వ సలహాదారుడుగా ఎంపికైన మహమ్మద్ అలీ షబ్బీర్ ను దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం నాడు హైదరాబాదులో కలిశారు, ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చంను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు, షబ్బీర్ ను కలిసిన వారిలో జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఎంపిటిసి సభ్యులు ఫిరంగి రాజేశ్వర్, నిమ్మ శంకర్ ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు స్వామి, రామస్వామి గౌడ్ ,మండల అధ్యక్షుడు అనంతరెడ్డి , పట్టణ అధ్యక్షుడు సీతారాం మధుసూదన్, నాయకులు గోపాల్ రెడ్డి, మహమ్మద్, కటిక శ్రీనివాస్, రమేష్, నరేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

అధికారులకు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

పెద్దపల్లి: రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

జీ ఎం అర్జీ -3 శ్రీ ఎన్. సుధాకర రావు ఆదేశాల మేరకు రామగుండం - 3 %ఉ% అడ్రియాల ప్రాజెక్టు ఏరియా లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు సెంటినరీ కాలనీ లో గల అధికారుల క్వాటర్స్ కొరకు సోమ వారము జిఎం కార్యాలయం నందు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఇందులో ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వాటర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఐదుగురు అధికారులు హాజరై,ముగ్గురు క్వాటర్స్ ను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఎస్ ఓ టు జిఎం అర్జీ 3 శ్రీ జీ. రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, డివైపిఎం జీ. శ్రీహరి తోపాటు మహేందర్ , సుధాకర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్

కామారెడ్డి, జనవరి 22, జనవాహిణి

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సిఫారసు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎవో మసూర్ అహ్మద్, డి ఆర్ డి ఓ సాయన్న, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వికారాబాద్ లో గ్యాస్ మంట...

- గ్యాస్ కొరతతో ప్రజల ఇక్కట్లు

- గో డౌన్లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (జనవాహిని న్యూస్):

అధికారుల అజ్యమాషి లేదు. పాలకులు పట్టించుకోరు. డీలర్లు నిర్లక్ష్యం వీడరు. ఫలితంగా గ్యాస్ మంట పుట్టింది. వినియోగదారులు రోడ్డెక్కారు. ఇంకేముంది పండగకు ముందు నుంచే ప్రజలకు ఇక్కట్లే ..ఇక్కట్లు.!!
వికారాబాద్ నియోజకవర్గంలో వంట గ్యాస్ అందుబాటులో లేక వినియోగదారులు రోడ్డెక్కారు. సంక్రాంతి పండుగ కంటే ముందు నుంచి వికారాబాద్ లో గ్యాస్ కొరత ఏర్పడింది గ్యాస్ కోసం వినియోగదారు లు గ్యాస్ ఏజెన్సీల ముందు బారులు తీసి గ్యాస్ కోసం వేచి ఉన్న ప్రయోజనం లేకపోయింది గ్యాస్ కొరత విషయమై ప్రజలు ఆందోళనకు దిగడంతో అధికారులు కళ్ళు తెరిచారు వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యా గయ్య నాయక్ జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వర్ వికారాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డిలు అధికారులతో కలిసి గ్యాస్ ఏజెన్సీ గోడౌన్లను తనిఖీ చేశారు. సంక్రాంతి పండుగ ముందు నుంచి గ్యాస్ కొరత ఉన్నట్లు గుర్తించారు వినియోగదారులకు అవసరమయ్యే మేరకు గ్యాస్ సరఫరా చేయడానికి ఏజెన్సీలు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు గత వారం రోజులుగా గ్యాస్ కొరత కారణంగా ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని మీడియాలో కథనాలు వస్తున్న సంబంధిత అధికారులు ఎస్ ఏజెన్సీ లతో చర్చించి వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు గ్యాస్ కొరత తీర్చేనాదులు లేకపోవడంతో ప్రజలు ఆందోళనకు దిగారు దీంతో జిల్లా అదనపు కలెక్టర్ సివిల్ సప్లై అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం గ్యాస్ ఏజెన్సీ వారితో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు రేపటి లోపు ఎనిమిది లారీల గ్యాస్ లోడ్ వస్తుందని ఏజెన్సీ డీలర్లు అధికారులకు తెలియజేశారు కాగా గ్యాస్ కొరత వికారాబాద్ లో అధికార ప్రతిపక్ష నాయకుల మధ్య మంట పుట్టించింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యాస్ ధర తగ్గడం దేవుడెరుగు. కానీ అంగట్లో గ్యాస్ కొరత ఏర్పడి ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్టించుకోవడంలేదని విమర్శ చేశారు ఇదే విషయాన్ని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తిప్పి కొట్టారు గ్యాస్ డీలర్ల నిర్లక్ష్యం వలన వికారాబాద్ పట్టణంలో మాత్రమే గ్యాస్ కొరత ఏర్పడిందని దీంతో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై ఎమ్మెల్యేపై బురద చల్లడం సమంజసం కాదని అన్నారు సకాలంలో గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ సరఫరా చేస్తే అధికార ప్రతిపక్షాల మధ్య పుట్టిన మంట చల్లారే అవకాశం ఉంది ఏజెన్సీలు ఆ దిశగా చర్యలు తీసుకొని ప్రజల ఇక్కట్లు తీర్చి అధికార ప్రతిపక్షా నాయకుల మధ్య సామరస్య భావాన్ని కల్పించాలని అందరం కోరుకుందాం..

బీజేపీ లో చేరిన వడ్డెర కుటుంబాలు

నంద్యాల ప్రతినిధి. జనవరి 22. జనవాహిని న్యూస్.

నంద్యాల పట్టణంలోని వివిధ వార్డుల్లో వున్న వడ్డెర కుటుంబాలు బీజేపి పార్టీలో చేరినట్లు నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. బీజేపి కార్యాలయంలో నంద్యాల అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, అభిరుచి అధ్వర్యంలో వడ్డెర సంఘం నాయకులు చల్లా మద్దిలేటి, మదు నేతృత్వంలో 50 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి ప్రజలకు ఇచ్చినమాట నిలబెట్టుకునే పార్టీ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కావాలంటే బీజేపీతో సాధ్యం అన్నారు. బీజేపి చేస్తున్న పథకాలు పేదలకు ఎంతో ఉపయోగం అన్నారు. పార్టీలో వడ్డెర సంఘం నాయకులు టి.వేంకటేశ్వర రావు,పుల్లయ్య,నాగరాజు,కృష్ణ,కటారి కృష్ణ,వరప్రసాద్,కిషోర్ బాబు,చిన్న,రవికువ మార్,రామాంజనేయులు,మద్దిలేటి,రఫీ,కామేశ్వర రావు చేరారు. ఈ కార్యక్రమంలో మండల గంగాధర్,లక్ష్మి రెడ్డి,కృష్ణా రెడ్డి,ఉపెంద్రణత రెడ్డి,శివ కుమార్ తదితరులు హాజరయ్యారు.ఆయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా నంద్యాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆడవాళ్ళ ఉచిత ప్రయాణం- ఆటో వాలకు ఉరితాడు..!!

- రుణం భారమై.. పెరుగుతున్న ఆత్మహత్యలు

- వికారాబాద్ జిల్లా బాపల్లి తాండలో ఘటన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (జనవాహిని న్యూస్):

తెలంగాణ ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వాళ్లలో సంతోషాన్ని నింపేసింది.. కానీ కొన్ని కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆటో వాళ్లకు ఉరితాడు అయ్యింది. ఆటో వాళ్లు అప్పు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఈ సంఖ్య రోజురోజుకు క్రమక్రమంగా పెరుగుతుంది. తాజాగా వికారాబాద్ జిల్లా బా పల్లి తండాలో రాహుల్ అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆటోపై ఉన్న అప్పు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది తెలంగాణ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టింది దీంతో అత్యధిక సంఖ్యలో మహిళలు తెలంగాణ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్నారు దీంతో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఆటో వాళ్లకు గిరాకి లేక దివాలా తీస్తున్నారు అధిక శాతం ఆటో వాళ్ళు ప్రైవేట్ ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలు పొంది ఆటోలు కొనుగోలు చేసి వాటిని నడుపుకొని జీవనోపాధి గడుపుతున్నారు పిల్లలను మంచి పాఠశాలల్లో చదివిస్తున్నారు ప్రయాణికులు లేక దివాలా తీయడంతో ఆటో వాళ్ళు అప్పుల ఊబిలో చిక్కుకున్నారు కొందరు ఆటో వాళ్ళు అతి కష్టం మీద ఆటపై ఉన్న అప్పులు చెల్లిస్తే మరికొందరు అప్పులు చెల్లించలేక ఫైనాన్స్ ముఖం చాటేస్తున్నారు దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో వాళ్లను ఆదుకుంటామని తెలంగాణ సర్కార్ వాళ్లకు హామీలు ఇచ్చింది కానీ ఇంకా ఆచరణలోకి రాకముందే అప్పుల భారం పెరిగిపోయి తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ఆటోలు నడుపుతున్న వారిలో అధికంగా నిరుద్యోగ యువకులే డ్రైవర్లుగా ఉన్నారు. వారంత చదువుకొని ఉద్యోగాలు రాక భార్య పిల్లల పోషణ కోసం పల్లె పట్టణాల్లో మకాం వేసి ఆటోలో నడుపుకొని పూట గడుపుకుంటున్నారు అయితే ఆటోలో ఎక్కే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో వాళ్లంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

ప్రధాన చౌరస్తాల్లో ఆటో డ్రైవర్లు ప్రయాణికుల కోసం పడిగాపులు కాస్తున్నారు చౌరస్తాలన్నీ ప్రయాణికులు లేక బోసి పోతున్నాయి బస్టాండ్ లో ప్రయాణికులు అధికంగా ఉన్న వారిలో మహిళల సంఖ్య అధికంగా ఉంది వారంతా ఉచిత బస్సు రాక కోసం ఎదురుచూస్తూ ఆటలో ప్రయాణించడానికి సుముఖంగా లేకపోవడంతో ఆటో డ్రైవర్లకు అప్పు ఆర్థిక భారం అయింది ప్రభుత్వం ఇప్పటికైనా ఆటో వాళ్లను ఆదుకోవడానికి ప్రత్యన్నయ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు

సింగరేణి కార్మిక వాడలలో మార్మోగిన రామనామ స్మరణ..

పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్).

అయోధ్య బాలరుమని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సెంటేనరీ కాలనీ శ్రీ కోదండ రామాలయం లో అధిక సంఖ్యలో సింగరేణి కార్మికుల కుటుంబాలు, మహిళలు కుల మాతాలకు అతీతంగా రామ నామ స్మరణ తో రామాలయ ప్రాంగణం మార్మోగింది. శ్రీరాముడు ధర్మానికి ప్రతీక ఒక కుటుంబం ఎలా ఉండాలో నేర్పింది శ్రీరాముని యొక్క జీవన విధానం తండ్రి యొక్క మాట కోసం వనవాసం వెళ్ళిన శ్రీరాముడు యావత్ ప్రపంచమంతా భారతదేశ వైపు చూస్తుంది 500 సంవత్సరాల తర్వాత అయోధ్య రామ మందిర నిర్మాణం చేయడం చరిత్రత్మకనిర్ణయం ఇది కేవలం హిందువుల విజయం కొన్ని దేశాలు ప్రత్యక్ష ప్రసారాలలో చూపించడం జరిగింది భారతదేశమంతటా ఈరోజు రామనామ స్మరణలొ నిమగ్నమయ్యారు యావత్ భారత ప్రజలు అయోధ్య రామ మందిరం బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఒక పండగలా జరుపుకున్నారు. వికాస తరంగణి మహిళలు అక్షింతలు ఇంటింటికి చేర్చడంలొ ముఖ్యపాత్ర పోషించార్ను ఈ కార్యక్రమంలో శ్రీ రామగిరి కాలనీ కోదండ రామాలయం అయ్యగార్లు మరియు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు జై శ్రీ రాం...

పొన్నం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- గీకురు రవీందర్ జెడ్పి ఫ్లోర్ లీడర్

కరీంనగర్:(జనవాహిణి బ్యూరో భానుబాబు) :– రాష్ట్ర రవాణా మరియు బిసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జడ్పీ ఫ్లోర్ గీకురు రవీందర్ అన్నారు. ఈ మేరకు జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ తో కలిసి చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేశవపట్నం 24/7 న్యూస్ వ్యాట్సప్ గ్రూపులో పాకాల విజయేందర్ రెడ్డి మరియు ఫేసు బుక్ లో మావురపు అశోక్ అనే వ్యక్తులు మంత్రిపై అసభ్య పదజాలంతో, అనుచిత పోస్టులు పెట్టారు. మంత్రి వ్యక్తిగత పరువు ప్రతిష్టలకు భంగం కలిగే విధంగా అసభ్య పోస్టులు పొట్టడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. సదరు వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా రంజక పాలనతో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ చూసి కొందరు దుర్మార్గులు ఓర్వలేకపోతున్నారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన సిగ్గు లేకుండా పిచ్చి రాతలు, వెర్రి కూతలు వేస్తున్నరన్నారు. సోషల్ మీడియాలో అసత్య పోస్టులు పెడితే ఊరుకునేది లేదని, కాంగ్రెస్ శ్రేణులు తిప్పి కొట్టడమే గాక సరైన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు పూదరి వేణు, ఎనగందుల లక్ష్మణ్, గట్టు ప్రశాంత్, పోటు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖేలో" కిక్ "ఇచ్చిన ఉమెన్స్...

- అభినందించిన కలెక్టర్ కేజీవీబీ విద్యార్థుల ఘనత

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (జనవాహిని న్యూస్):"ఖేలో ఇండియా" ఉమెన్స్ కిక్ బాక్సింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో జిల్లా నుంచి కేజీబీవీ బొ%శీ% రాస్ పేట్ కు చెందిన నలుగురు విద్యార్థినులు ఏ వైష్ణవి 8క్లాస్ గోల్డ్ మెడల్, పీ.నందిని 8క్లాస్ సిల్వర్ మెడల్, ఎస్. నవిత 8క్లాస్ సిల్వర్ మెడల్, ఎన్ నందిని 9క్లాస్ బ్రోన్స్ మెడల్ లను సాధించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈనెల 20, 21 తేదీలలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం వేదికగా నిర్వహించిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ సిల్వర్ మరియు బ్రాంజ్ మోడల్స్ ని గెలుచుకున్నందున ఈ సందర్భంగా వీరిని ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుక దేవి విజేతలైన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. కేజీబీవీ ఎస్ఓ రాధిక , కోచ్ సాయిలు మాస్టర్ ని అభినందించారు.

రంగు మారిన ఆగని గుడ్ల అక్రమ రవాణా

మహబూబ్ నగర్ కొనుగోలు.. చౌడపూర్ లో విక్రయం

సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసులకు డి డబ్ల్యు ఓ ఫిర్యాదు

వికారాబాద్ జిల్లాలో అంగన్వాడి గుడ్ల విక్రయం జరగలేదు

డి డబ్ల్యు ఓ లలిత కుమారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (జనవాహిని న్యూస్): అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అయ్యే కోడిగుడ్ల సరఫరా లో అవినీతిని నిరోధించడానికి ఐసిడిఎస్ అధికారులు చర్యలు తీసుకుంటున్న ఏదో విధంగా కోడిగుడ్ల అక్రమ రవాణా జరుగుతుంది. ఆ జిల్లా ఈ జిల్లా అని కాదు అక్రమ రవాణాకు బ్రేక్ వేయడానికి కోడిగుడ్డు రంగు మార్చిన ఏదో ఒకచోట నుంచి అంగట్లోకి కోడిగుడ్లు వచ్చేస్తున్నాయి. పిల్లలకు తల్లులకు అందవలసిన కోడిగుడ్లు అంగట్లో ప్రత్యక్షం కావడంతో ఆ శాఖ పనితీరు వివాదస్పదమయితుంది తాజాగా వికారాబాద్ జిల్లాలోని చౌడపూర్ లో రంగు మారిన కోడిగుడ్లు అంగట్లో ప్రత్యక్షం కావడంతో వివాదాస్పదం అయింది ఈ విషయమై సమగ్ర దర్యాప్తుకు జిల్లా డి డబ్ల్యూ ఓ లలిత కుమారి పోలీసులకు ఫిర్యాదు చేసింది ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేసి చౌడాపూర్ అంగట్లో లో ప్రత్యక్షమైన రంగు కోడిగుడ్ల విక్రయం విషయమై తేల్చారు చౌడపూర్ గ్రామానికి చెందిన పెంటయ్య అనే వ్యక్తి మహబూబ్ నగర్ లోని పాన్ చౌరస్తాలో ఒక డీసీఎం లో అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే రంగు కోడిగుడ్లను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు ఆ కోడిగుడ్లను చౌడపూర్ లో విక్రయిస్తుండగా గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేసి మీడియాకు సమాచారం అందించారు దీనిపై వికారాబాద్ జిల్లా డీ డబ్ల్యూ ఓ లలిత కుమారి విచారణ జరిపారు వికారాబాద్ జిల్లాలోని ఏ అంగన్వాడి సిబ్బంది కోడిగుడ్లను అంగట్లో విక్రయించినట్లు తేలలేదు ఈ విషయమై డి డబ్ల్యు ఓ లలిత కుమారి వివరణ ఇచ్చారు పత్రికల్లో సోషల్ మీడియాలో వైరల్ అయినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని జిల్లాలో ఎక్కడ అంగనవాడి గుడ్ల విక్రయం జరగలేదని తేల్చి చెప్పారు మహబూబ్ నగర్ జిల్లాలో కొనుగోలు చేసిన అంగన్వాడి గుడ్లను చౌడాపూర్ గ్రామస్తులు పెంటయ్య చౌడాపూర్ లోనే విక్రయించినట్లు తేలినందున ఆయనపై క్రిమినల్ చర్య తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు ఈ విషయమై దర్యాప్తు జరిగిందని నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉందని తెలియజేశారు

శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కన్నుల పండుగగా జరిగింది

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 22 భారత దేశ చరిత్ర లో కానీ విని ఎరుగని రోజంటూ ఉంటే జనవరి 22 అని పూజారులు శాస్త్రవేత్తలు చెప్తున్నారు అయితే శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కొరకు ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు సుమారు 500 సంవత్సరాల నుండి ఈ పోరాటం జరుగుతూనే ఉంది ఎన్నో ప్రభుత్వాలు మారిన ఇటువంటి మహాకార్యాన్ని ఎవరు కూడా ముందుకు తీసుకురాలేకపోయారు ఇప్పుడు ఉన్న భారత ప్రధాని మోడీ గారు ఇట్టి అయోధ్య రామ మందిరానికి ప్రత్యేకమైన శ్రద్ధ ఉంచి శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఈరోజు చేయడం జరిగింది ఇట్టి శుభకార్యాని మోడీ గారు చేయడం వల్ల మన ప్రధాని అయిన మోడీ గారు కారణజన్ముడని పండితులు గొప్పగా చెప్పుతున్నారు ఇదిలా ఉండగా మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు బైక్ ర్యాలీ చేస్తూ మండల కేంద్రంలో శ్రీరామ జయరామ జయ జయ రామ అంటూ మార్మోగేవిధంగా నినాదాలు చేస్తూ భజన భక్తులతో పాటు మహిళలు కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం విశేషంగా ఉంది అందరూ కూడా గుడి సమక్షంలో ఒక టీవీ ద్వారా అయోధ్యలో జరిగిన శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను తిలకించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని చూసిన ప్రజలు ఏ జన్మ పుణ్యమో ఈరోజు శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్టను చూడడం జరుగుతుంది అని సంతోషంలో మునిగిపోయారు అనంతరం కేంద్రం నుండి వచ్చిన అక్షింతలను వారి వారి తలపై వేసుకున్నారు. అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు మరియు అదే రోజు మూడు గంటల సమయం నుండి శ్రీరాముని విగ్రహ శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు యువకులు మహిళలు పూజారులు భజనతో పాటు డీజే సంగీతనీకి చిందులు వేస్తూ జైశ్రీరామ్ అంటూ వాడవాడలో ఊరేగింపుగా తిప్పుతూ ఆంజనేయ స్వామి గుడి దగ్గరకు చేరుకున్నారు తదనంతరం మహిళలు గుడి లోపల జ్యోతులు వెలిగించి శ్రీరామ విగ్రహ ప్రతిష్టకు ప్రాణం పోసే విధంగా పలు కార్యక్రమం చేపట్టారు.

శోభాయమానంగా శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 22

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి పల్లి గ్రామపంచాయతీ యందు ఈరోజు అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్నడంతో గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరు మొత్తం తిరుగుతూ భజన భక్తులు భజనలు చేస్తూ ప్రతి ఒక్కరూ వారి ఊరు వాడ ఇంటిని గుడిని శుభ్రం చేసుకుని గుడి దగ్గర విగ్రహ ప్రాణ ప్రతిష్ట లో భాగంగా దైవభక్తితో జై శ్రీరామ్ అంటూ ఎంతో ఉత్తేజంతో యువకులు పెద్దలు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

ఆయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా ఎస్బీఐ కాలనీ శ్రీసీతారామలక్ష్మణ హనుమాత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు.

- ఆలయ చైర్మన్ మల్లుగాళ్ళ సుబ్బరాయుడు.

నంద్యాల ప్రతినిధి. జనవరి 22. జనవాహిని న్యూస్. అయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా స్థానిక నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీ, త్యాగరాజ నగర్ యందు వెలసిన శ్రీ సీతారామలక్ష్మణ హనుమాత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు ఆలయ ప్రధాన కార్యదర్శి మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మరియు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ మల్లుగాళ్ళ విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో శ్రీరాములవారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సోదర, సోదరీమణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పూజలో పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం భక్తుల మధ్య రామజ్యోతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీ, త్యాగరాజ నగర్ యందు వెలసిన శ్రీ సీతారామలక్ష్మణ హనుమాత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయి బ్రాహ్మణ సోదర, సోదరీమణులు, ప్రజలు, భక్తాదులందరూ రాములవారి కృపకు అందరు పాత్రులు కావాలని కోరారు. జై శ్రీరామ్.

ఆయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా నంద్యాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

నంద్యాల ప్రతినిధి. జనవరి 22. జనవాహిని న్యూస్.

అయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా నంద్యాల పట్టణం షాదిక్ నగర్లో వెలసిన రామాలయంలో స్థానిక కౌన్సిలర్ కృష్ణమోహన్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీరాములవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందుముస్లిం సోదరులు కలిసి రామాలయంలో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం హిందు ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్రెడ్డి, సిద్ధశివరాం, రమేష్, ఆదిరెడ్డి, మాబాషా, మార్కెట్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మతసామరస్యతకు ప్రతీకగా నంద్యాల పట్టణం నిలించదన్నారు. అయోధ్య రామమందిరంలో శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా నంద్యాలలో హిందూముస్లిం సోదరులు కలిసి పట్టణంలోని షాదిక్ నగర్ లో వెలసిన రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాములవారి కృపకు అందరు పాత్రులు కావాలని కోరారు.

వికలాంగుల సదరం క్యాంపు కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (జనవాహిని న్యూస్): వికలాంగులకు సదరం క్యాంపుకు సంబంధించి (మంగళ వారము) 23.01.2024.. 12.00 గంటల నుండి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24, 30,31. తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్న అంగవైకల్యం. బుద్ధి మాంధ్యత.చెవుడు మూగ. గల దరఖాస్తుదారులు హాజరుకావాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈనెల 27, 30 వ తేదీల్లో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించే క్యాంపులకు అంగ వైకల్యం,అంధులు.హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి క్యాంపులకు గతంలో సదరం సర్టిఫికెట్ పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితోపాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

క్యాంపు వివరాలు,

భగీరథ నీరు వృధా నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు

జన వాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 22

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ముక్కర్లబాద్ గ్రామపంచాయతీ సమీపంలో మిషన్ భగీరథ నుండి వచ్చే నీరు ఉబికి వస్తున్న తీరు జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది పైప్ లైన్ పగలడంతో పెద్ద ఎత్తున నీరు లీక్ కావడం జరుగుతుంది ఇలాంటి పైపులను జాగ్రత్తగా రిపేరు చేసుకోగల రూ. ఆషామాషీగా పని చేయడం వల్ల ఇలాంటి ప్రాబ్లం జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా భగీరథ పైపులైను సరైన పద్ధతిలో చేస్తే నాలుగు ఊర్లకు నీళ్లు అందే అవకాశం ఉంది లేదంటే వృధాగా పోతున్న ఏమి లాభం లేక పోతుంది అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

అగ్ని వీర్ కోసం యువత ముందుకు రావాలి

ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం

మార్చి 17న ఆన్ లైన్ పరీక్ష

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 (జనవాహిని న్యూస్):ఎయిర్ ఫోర్సులో అగ్ని వీర్ వాయుగా ఎంపిక కొరకు జిల్లా యువతి, యువకులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ గుర్ ప్రీత్ఆత్వాల్, సికింద్రాబాద్ విభాగం తో కలసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ లేదా దానికి తత్సమాన విద్యార్హత గల విద్యార్థులు మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో 50 శాతం మార్కులు గల అభ్యర్థులు లేదా తత్సమాన డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు 02 జనవరి, 2004 మరియు 02 జూలై, 2007 మధ్య జన్మించిన యువతి యువకులు అగ్ని వేర్ వాయు ఎంపిక కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ జనవరి 17 నుండి 06 ఫిబ్రవరి, 2024 వరకు %ష్ట్రజూ://ఖస్త్రఅఅజూఖ్ష్ట్రఖుఎబ.ఎఖుఎ.అఅ/ ఎఖుతీఖు% దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్ లైన్ పరీక్ష 17 మార్చి, 2024న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువతి, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అగ్ని వీర్ వాయు కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.అంతకుముందు ఎయిర్ ఫోర్స్ కమాండర్ గుర్ ప్రీత్ అత్వాల్ స్థానిక ఎస్ఏపీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి విద్యార్థులకు అగ్ని వీర్ వాయుపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయాల, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హనుమంత్ రావు, ఎయిర్ ఫోర్స్ అధికారి కె.రాజేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అయోధ్యలో బాలరాముని ప్రతిష్ట జన్మ ధన్యం

- పది దేవాలయాల్లో 5వేల శ్రీరాముని క్యాలెండర్ లు పంపిణీ.





నంద్యాల ప్రతినిధి. జనవరి 22. జనవాహిణి న్యూస్.

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ చేయడంతో జన్మధన్యం అయిందని నంద్యాల బీజేపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని పది దేవాలయాలను సందర్శించారు. అయోధ్యలో బాలరాముని ప్రతిష్ట సందర్భంగా దేవాలయాల్లో పూజలు చేసి అయిదు వేల క్యాలండర్ లు పంపిణీ చేశారు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, భరత మాత ఆలయం, బాలాజీ కాంప్లెక్స్, కొత్త పల్లి ఆంజనేయస్వామి దేవాలయం లతో పాటు వివిధ దేవాలయాల్లో జై శ్రీరామ అనే నినాదాలు చేస్తూ క్యాలెండరు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు విగ్రహ ప్రతిష్ట కన్నుల పండుగగా చూశారని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు వీక్షించడానికి లైవ్ లో చూసే విధంగా టీవీలు ఏర్పాటుచేశారు అన్నారు. 500 ఏళ్ల కల సాకారం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు చేశారు. అయోధ్య నిర్మాణానికి సహకరించిన రామ భక్తులకు పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కసెట్టీ కృష్ణ మూర్తి,చంద్ర శేఖర్,శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో రామయ్య ప్రాణ ప్రతిష్ట. హుస్నాబాద్ లో రామ భజనలు రామ జపాలు

(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ.రాజేందర్)

దేశ వ్యాప్తంగానే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఎందరో కల అయినటువంటి అయోధ్య రామ మందిర నిర్మాణ ఘట్టం, రాములోరి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ లో రాములవారి గుడిలో ప్రజలు రామనామాలతో భజనలు జపాలు చేస్తూ అయోధ్యలో జరిగే శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించారు రామునికి ఇష్టమైన పిండి వంటలు పండ్లు సమర్పించారు అయోధ్యలో జరిగే రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు రామ భక్తుల 500 ఏళ్ళ పోరాటం ఫలించడంతో నిజంగా నోటి వెంట మాటలు కూడా రావడం లేదని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. రథయాత్రతో అయోధ్య పోరాటానికి నాంది పలికిన ఎల్ కే అద్వానీ, విశ్వ హిందూ పరిషత్ సహా సంఘ్ పరివార్... ఆ తర్వాత ప్రధాని మోదీ చేతుల మీదుగా రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఏ ఒక్కరి పాత్రను తక్కువ చేసి చూడలేము. కరసేవకుల త్యాగాలనైతే అస్సలు విస్మరించలేము. నేటి అద్భుతఘట్టం ఆవిస్మృతమైన క్షణాలను మాటల్లో వర్ణించలేము ఆ శ్రీరాముడే స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీని పిలిపించుకున్నారడంలో ఎలాంటి సందేహం లేదు. 11 రోజుల పాటు కఠోర దీక్షతో మోదీ, తనకు రాములోరు అప్పగించిన కార్యాన్ని పూర్తి చేశారు. అయోధ్య రామ మందిరం ఈ కాలంలో ప్రారంభం మా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని మొత్తానికి అయోధ్యలో రామయ్య కొలువుతీరడం ప్రపంచ వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి..హుస్నాబాద్ స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లోనీ విద్యార్థులు ర్యాలీ తీసి అంబేద్కర్ చౌరస్తాలో శ్రీరాముని లక్ష్మణుని సీత లవకుశ సూర్పనఖ రావణాసుర పాత్రలతో వేషధారణలో కొన్ని స్కిట్లు వేశారు. శ్రీరాముని పాటలతో భజనలు కోలాటాలు నృత్యాలు చే

హిందువుల స్వప్నం సాకారంమైన తరుణం

శ్రీరామ మందిరం

- సి జె ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన పడమటి లక్ష్మారెడ్డి

పటాన్చెరు జనవరి 22 (జనవహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్)-:

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోగ్రామ పురవీధుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యాండు, డీజే తో భారీ ర్యాలీ అయోధ్య లో రాముల వారి ప్రాణ ప్రతిష్ట లో భాగంగా గుమ్మడిదల శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్ తో రాములవారి ప్రాణ ప్రతిష్ట వీక్షణ ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటుచేసిన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీరామ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యానవన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాక...

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (జనవాహిని న్యూస్):శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ నీరజ ప్రభాకర్ మరియు బృందం సభ్యులు పర్యటించనున్నట్లు ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి ఒక ప్రకటన తెలిపారు. ఈనెల 24న ఈ బృందం పూడూరు గ్రామంలోని ఆర్చిడ్ పాలిహౌస్ ను, మామిడి తోటను అదేవిధంగా వికారాబాద్ హార్టికల్చర్ ఫార్మ్ ను క్షేత్రస్థాయిలో సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మామిడి సాగుపై రైతులకు ఈ బృందం శిక్షణ ఇవ్వన్నట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. రైతులు ఇట్టి శిక్షణ

కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నమ్మించి గొంతు కోశారు..

ఘాతుకానికి పాల్పడిన స్నేహితులు

రుద్రారం అటవీ ప్రాంతంలో సంఘటన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22 (జనవాహిని న్యూస్): అందరూ అడ్డ కూలీలనంట.. వారంతా మిత్రులయ్యారు. సరదా కోసమో... పని కోసమో తెలియదు గాని అటవీ ప్రాంతానికి వచ్చి తోటి మిత్రుని గొంతు పరారయ్యారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం రుద్రారం గ్రామ అటవీ ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తుంది వికారాబాద్ లో అడ్డ కూలీలుగా పనిచేసే వారు ఒక ఆటోలో కోటపల్లి ప్రాజెక్ట్ ప్రాంతంలోని రుద్రారం గ్రామ అటవీ ప్రాంతంలోకి వెళ్లారు అక్కడ వారి మధ్య ఏమి జరిగిందో తెలియదు కానీ ఆటోలో వెళ్లిన నలుగురిలో ఒకరి గొంతు కోసి మిగతా వారంతా పరారీ అయ్యారు ఈ విషయం తెలియగానే గ్రామస్తులు ధారూర్ పోలీసులకు సమాచారం అందించారు వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వికారాబాద్ ఆసుపత్రికి తరలించారు ధరూర్ పోలీసులు బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా ఆ ప్రాంతం గుండా వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి వచ్చారు జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు తక్షణమే తీవ్రంగా గాయపడిన యువకుడికి మెరుగైన చికిత్స